www.aksharadarbar.com
మంగళవారం 02, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :128 | పేజీలు : 06 | వెల : 05

ఉత్తరప్రదేశ్‌లో 107 మంది మృతి

- హాథ్రాస్ సత్సంగ్ కార్యక్రమంలో తీవ్ర తొక్కిసలాట
- సమీప ఆస్పత్రులకు క్షతగాత్రుల తరలింపు
- ప్రధాని మోడీ, సీఎం యోగీ తదితరుల దిగ్భ్రాంతి
- సంఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు

02

ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 107 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

- అక్షర దర్బార్, లక్నో

ఓవర్ టు ఢిల్లీ..

రేపు ఢిల్లీ వెళ్లనున్న సీఎం రేవంత్ రెడ్డి

- నేటి రాత్రికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..
- హైకమాండ్ పిలుపుతోనే రాజధానికి పయనం
- పీసీసీ ఛీఫ్, మంత్రివర్గం కూర్పు ఫైనల్ చేసే అవకాశం
- 4న కేబినెట్ విస్తరణ ఉండొచ్చని ఊహాగానాలు
- కాంగ్రెస్‌లో కాకరేపుతున్న పరిణామాలు

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. ఆషాఢమాసం వస్తుండటంతో ఈనెల 4న కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉంది. మార్పులు చేర్పులపై పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, జీవన్‌రెడ్డికి కేబినెట్‌లో బెర్త్ దక్కనుందనే టాక్ వినిపిస్తోంది. ఈమేరకు అన్ని ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల వెంటనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. అది కాస్తా వాయిదా పడింది. అయితే ఈసారి కన్ఫర్మ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే మంత్రివర్గ విస్తరణకు సంబంధించి జాబితా సిద్ధమైనట్లు, దానికి హైకమాండ్ ఆమోదముద్ర వేసినట్లు సమాచారం. రేపు సాయంత్రానికి అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీకి వెళ్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే మంత్రి ఉత్తమ్‌కుమార్ ఢిల్లీలోనే ఉండగా, మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీకి బయలుదేరారు. అధిష్టానం పిలుపు మేరకే సీఎం, డిప్యూటీ సీఎం రాజధాని బాటపట్టినట్లు తెలుస్తోంది. నిన్న గవర్నర్ రాధాకృష్ణన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించినట్లు సమాచారం. 4వ తేదీన అందుబాటులో ఉండాలని గవర్నర్‌ను కోరినట్లుగా వార్తలు వచ్చాయి. ఈక్రమంలోనే రేపు సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్తుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతుంది. ఇప్పటికే పీసీసీతోపాటు కేబినెట్‌లో చోటు కోసం ఆశావహులంతా ఢిల్లీలోనే మకాం వేశారు.

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

అతిపెద్ద సమస్యగా సైబర్ క్రైమ్

- చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
- సైబర్ నేరాలు, గంజాయిపై యుద్ధం చేస్తున్నాం
- సినిమా థియేటర్లలో ఈ నేరాలపై ప్రచారం చేయాలి
- టీవీ చానళ్లు కూడా సామాజిక బాధ్యతను పంచుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

05

9 మంది ఇన్ స్పెక్టర్ల బదిలీ

- ఐదుగురు ఎస్సైలు కూడా ట్రాన్స్ ఫర్
- పరకాల, ఆత్మకూర్, గీసుకొండ, ట్రాఫిక్ సీఐలకు స్థానచలనం

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 9 మంది ఇన్ స్పెక్టర్లు, ఐదుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. శాంతిభద్రతల విభాగంలో పనిచేస్తున్న పరకాల, ఆత్మకూర్, గీసుకొండ తదితర పోలీస్ స్టేషన్ల ఇన్ స్పెక్టర్లకు స్థానచలనం కలిగింది. ఇన్ స్పెక్టర్ ఆర్ సంతోష్ ఆత్మకూర్, బి క్రాంతి కుమార్ పరకాల, డి రవిరాజు వరంగల్ వీఆర్, జీ బాబులాల్ గీసుకొండ, ఎల్ పవన్ కుమార్ టాస్క్ ఫోర్స్, ఏ సువర్ణ సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్, కరుణాకర్ వరంగల్ సిసిఆర్ బీ, కే రామకృష్ణ వరంగల్ ట్రాఫిక్, కే శ్రీధర్ టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ గా బదిలీ అయ్యారు. సబ్ ఇన్ స్పెక్టర్లు ఎస్ వెంకన్న గీసుకొండ నుంచి వీఆర్, జి రాజేష్ రెడ్డి ఆత్మకూరు నుంచి వరంగల్ వీఆర్, ఎన్ చెన్నకేశవులు దేవరుప్పుల నుంచి జనగామ పోలీస్ స్టేషన్, పస్తం శ్రీనివాస్ హనుమకొండ నుంచి వరంగల్ వీఆర్, జి అనిల్ కుమార్ ఐనవోలు నుంచి వరంగల్ వీఆర్ కు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీపీ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు విడుదల చేశారు. త్వరలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరికొన్ని బదిలీలు కూడా జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

ఆర్టీసీలో 3035 కొలువులు

- భర్తీకి ప్రభుత్వం అనుమతి
- మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం
- కొత్త రక్తంతో ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తామని వెల్లడి

05

రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

- 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాలి
- వర్షాకాలంలో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి
- అన్ని ఏరియాల జీఎంలకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ దిశానిర్దేశం

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఓవర్ టు ఢిల్లీ..

- రేపు ఢిల్లీ వెళ్లనున్న సీఎం రేవంత్ రెడ్డి
- నేటి రాత్రికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క..
- హైకమాండ్ పిలుపుతోనే రాజధానికి పయనం
- పీసీసీ ఛీఫ్, మంత్రివర్గం కూర్పు ఫైనల్ చేసే అవకాశం
- 4న కేబినెట్ విస్తరణ ఉండొచ్చని ఊహాగానాలు
- కాంగ్రెస్‌లో కాకరేపుతున్న పరిణామాలు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. ఆషాఢమాసం వస్తుండటంతో ఈనెల 4న కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉంది. మార్పులు చేర్పులపై పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, జీవన్‌రెడ్డికి కేబినెట్‌లో బెర్త్ దక్కనుందనే టాక్ వినిపిస్తోంది. ఈమేరకు అన్ని ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల వెంటనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. అది కాస్తా వాయిదా పడింది. అయితే ఈసారి కన్ఫర్మ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే మంత్రివర్గ విస్తరణకు సంబంధించి జాబితా సిద్ధమైనట్లు, దానికి హైకమాండ్ ఆమోదముద్ర వేసినట్లు సమాచారం. రేపు సాయంత్రానికి అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీకి వెళ్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే మంత్రి ఉత్తమ్‌కుమార్ ఢిల్లీలోనే ఉండగా, మంగళ వారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీకి బయలుదేరారు. అధిష్టానం పిలుపు మేరకే సీఎం, డిప్యూటీ సీఎం రాజధాని బాటపట్టినట్లు తెలుస్తోంది. నిన్న గవర్నర్ రాధాకృష్ణన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించినట్లు సమాచారం. 4వ తేదీన అందుబాటులో ఉండాలని గవర్నర్‌ను కోరినట్లుగా వార్తలు వచ్చాయి. ఈక్రమంలోనే రేపు సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్తుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతుంది. ఇప్పటికే పీసీసీ తోపాటు కేబినెట్‌లో చోటు కోసం ఆశావహులంతా ఢిల్లీలోనే మకాంవేశారు.

సీతక్కకు ప్రమోషన్ !

మంత్రివర్గ విస్తరణలో స్త్రీ, శిశు సంక్షేమం, పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న సీతక్కకు ప్రమోషన్ దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం హోంశాఖ రేవంత్ దగ్గరే ఉండటంతో తనకు అత్యంత సన్నిహితురాలైన సీతక్కకు కీలకమైన ఈ శాఖను ఇవ్వాలని రేవంత్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉండగా మహిళకే హోంశాఖను ఇచ్చినట్లుగానే.. ఇప్పుడు రేవంత్ కూడా అదే సంప్రదాయాన్ని పాటించాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుత మంత్రివర్గంలో ఒక్క సీతక్కశాఖ మినహా సీనియర్ మంత్రుల శాఖలను మార్చబోరని తాజాగా మీడియాతో చిట్ చాట్ లో మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

పెను విషాదం

- ఉత్తరప్రదేశ్ లోని హాథ్రస్ సత్సంగ్ కార్యక్రమంలో తీవ్ర తొక్కిసలాట
- దాదాపు 107మంది మృతి చెందినట్లు గుర్తింపు
- సమీప ఆస్పత్రులకు క్షతగ్రాత్రుల తరలింపు
- ప్రధాని మోడీ, సీఎం యోగీ తదితరుల దిగ్భ్రాంతి
- సంఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు

అక్షర దర్బార్, లక్నో: ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 107 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ దుర్ఘటనపై హాథ్రస్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశీష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తోంది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నాం. 50 నుంచి 60 మంది వరకు మృతిచెందినట్లు వైద్యులు చెబుతున్నారు. ఇది ఓ ప్రైవేటు కార్యక్రమం. సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారు. కానీ, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలపైనే దృష్టిసారించాం అని తెలిపారు. దీనికి తోడు ఎటా జిల్లాకు చెందిన 27మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు. ఇప్పటివరకు పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారు. గాయపడినవారికి చికిత్స అందుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయని ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి మీడియాకు వెల్లడిరచారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ విషాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలం వద్దకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు. హాథ్రస్ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులు విచారం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు యూపీ ప్రభుత్వంతో నిరంతరం టచ్‌లో ఉన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.'ఉత్తర్‌ప్రదేశ్ ఘటన బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని అమిత్ షా, తెలిపారు. హాథ్రస్ ఘటనలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. స్థానిక యంత్రాంగం అన్ని విధాలుగా సాయాన్ని అందిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. క్షతగాత్రులకు చికిత్స అందించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. 'ఇండియా' కూటమి శ్రేణులు సహాయక చర్యల్లో భాగం కావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. భోలే బాబా సత్సంగం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. దీంతో తొక్కిసలాట జరిగినట్లు పేర్కొంటున్నారు.

గులాబీ పార్టీకి..
మరో బిగ్ షాక్

- హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయానికి మున్సిపల్ అధికారుల నోటీసులు
- మూడు రోజుల్లో అనుమతి పత్రాలు అందించాలి
- లేకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరిక

అక్షర దర్బార్, హనుమకొండ : హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. పార్టీ ఆఫీస్ కోసం స్థలం కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలు అందించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడికి నోటీసులు పంపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు నోటీసులు జారీ అయినట్లు సమాచారం. మూడు రోజుల్లో అనుమతి పత్రాలు అందించకుంటే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసులో వెల్లడించారు. కాగా ఇదే అంశంపై గతంలో రెండు పర్యాయాలు కార్పొరేషన్ అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు స్పందించలేదని సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో అధికార పార్టీ ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు అధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. మున్సిపల్ అధికారుల నోటీస్‌కు గులాబీ పార్టీ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి. మరోపక్క అనుమతులు లేకుండా నిర్మించారని పేర్కొంటూ నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని కూల్చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిన్న కలెక్టర్‌ను ఆదేశించిన సంగతి తెలిసిందే.

మామిడాల ఇస్తారి
మరో ఘనత

- రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ మెంబర్ గా ఎన్నికైన కేయూ జువాలజీ ప్రొఫెసర్

అక్షర దర్బార్, హన్మకొండ: లండన్‌లోని ప్రతిష్ఠాత్మక రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ మెంబర్‌గా కేయూ ప్రొఫెసర్ డాక్టర్ మామిడాల ఇస్తారి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ లండన్ నుండి సమాచారం వచ్చిందని ఇస్తారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా బయాలజీ విభాగంలో పరిశోధనలు గావించే ప్రొఫెసర్లు దీనికి మెంబర్లుగా ఎన్నికవుతారు. కాకతీయ యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఇస్తారి రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ సభ్యునిగా ఎన్నికవడంతో వర్సిటీ ప్రొఫెసర్లు పలువురు అభినందించారు. డాక్టర్ ఇస్తారి ఇప్పటికే 100కుపైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు. నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్ లాంటి అంతర్జాతీయ జర్నల్స్ లో కూడా గతంలో ఇస్తారి పరిశోధనా పత్రాలు ప్రచురించారు. ఇటీవల రెండు పేటెంట్ లు పొందినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 10 మంది విద్యార్థులు ఇస్తారీ వద్ద పీహెచ్డీ పూర్తి చేశారు. అమెరికాలో సీవీ రామన్ ఫెలోషిప్ ద్వారా పీడీఎఫ్ కూడా పూర్తి చేశారు. చైనా, స్పెయిన్, మలేషియా, సింగపూర్ లాంటి దేశాల్లోని వివిధ యూనివర్సిటీల్లో పరిశోధనా పత్రాలను ప్రచురించారు.

కొత్త చట్టాలపై అవగాహన కల్పించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: దేశవ్యాప్తంగా సోమవారం నుంచి అమలవుతున్న నూతన క్రిమినల్ న్యాయ చట్టాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ముమ్మర ప్రచారం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. నూతన క్రిమినల్ న్యాయ చట్టాలతో రూపొందించిన క్రిమినల్ మేజర్ యాక్ట్స్ పుస్తకాలను పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రారంభించారు. ఆయన పోలీస్ అధికారులకు ఈ పుస్తకాలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఝా మాట్లాడుతూ నూతన నేర చట్టాల ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం అందించడం జరగడంతో పాటు, సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఈ నూతన నేర చట్టాలపై అన్ని వర్గాలకు అవగాహన కల్పించే విధంగా తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రచారం జరిపించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ రాగ్యానాయక్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, డేవిడ్‌రాజు, ఇన్ స్పెక్టర్లు శ్రీధర్‌రావు, సంజీవ్, ఎస్సై రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రిమినల్ మేజర్ యాక్ట్స్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సీపీ, పోలీస్ అధికారులు

రోగుల బంధువులతో మాట్లాడుతున్న కలెక్టర్

మెరుగైన వైద్యం అందించాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, మహాదేవపూర్ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం మండలంలోని మెట్టుపల్లి మండల పరిషత్ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై ఆరా తీశారు. కాళేశ్వరం– కుంట్లం రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, డీఈ సాయిలు, ఏఈ రవీందర్, మహాదేవపూర్ సీడీపీఓ రాధిక, ఎంపీపీ రాణి బాయి పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో చోరీ

అక్షర దర్బార్, మంగపేట: మంగపేట మండలం కమలాపురం శివారులోని శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి దొంగలు పడ్డారు. ఆలయ అర్చకులు ఈశ్వరానంద్ శర్మ మంగళవారం ఉదయం ఆలయానికి వచ్చే సరికి ఆలయ తాళాలు పగుల గొట్టి ఉన్నాయి. దీంతో ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

వినతిపత్రం ఇస్తున్న బీజేవైఎం నాయకులు

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

బీజేవైఎం దుగ్గొండి మండల అధ్యక్షులు ఈర సందీప్

అక్షర దర్బార్, దుగ్గొండి : రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీజేవైఎం దుగ్గొండి మండల అధ్యక్షుడు ఈర సందీప్ కోరారు. మంగళవారం బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తహసీల్దార్ రవిచంద్రా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండలాధ్యక్షుడు ఈర సందీప్ మాట్లాడుతూ ఉద్యోగ నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడుపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కలెక్టర్ ను కలిసిన తక్కళ్లపల్లి

అక్షర దర్బార్, నర్సంపేట : వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని కలెక్టర్ ను కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయుటకు అధికారులకు సహకరిస్తూ కలిసి ముందుకు నడుస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందించాలని, నర్సంపేట నియోజకవర్గ ప్రజల సమస్యల దృష్ట్యా వెంటనే స్పందించాలని వరంగల్ కలెక్టర్ ను వారు కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దండెం రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కు పూలకుండీని అందజేస్తున్న రవీందర్ రావు

కాళేశ్వరంలో ఒకేరోజు రెండు చోరీలు

అక్షర దర్బార్, మహాదేవపూర్: కాళేశ్వరంలో దొంగలు పెట్రేగిపోతున్నారు. పట్టపగలే చోరీలకు పాల్పడుతున్నారు. సోమవారం ఒక్క రోజే కాళేశ్వరంలో రెండు దొంగతనాలు జరిగాయి. కాళేశ్వరంలోని ఓ కిరాణా షాపు నుంచి దుండగుడు నగదు అపహరించినట్లు తెలిసింది. ఇది జరిగిన కొన్ని గంటలకే రాత్రి 10:30 సమయంలో ఓ బైకును గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించినట్లు సమాచారం. గతంలో కూడా కాళేశ్వరంలో పలుమార్లు చోరీలు జరిగాయి. వరస దొంగతనాలతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దొంగలను పట్టుకోవడంలో, చోరీల నియంత్రణలో పోలీసులు విఫలమయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఆత్మకూర్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల : ఆత్మకూరు చెరువును మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. సుమారు రెండు కిలోమీటర్లకుపైగా ఉన్న చెరువు కట్ట వెంబడి స్వయంగా నడిచి కోతకు గురైన కట్టను, దెబ్బ తిన్న తూములను, మత్తడిని పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మకూరు చెరువు కింద సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తారని, ఆత్మకూర్, కామారం, చౌల్లపల్లి గ్రామాలతో పాటు అనేక గ్రామాల రైతుల పంటలకు ఉపయోగపడుతుందని, మత్స్య కార్మికులకు ఈ చెరువు జీవనాధారంగా ఉందని అన్నారు. చెరువు కట్ట శాశ్వత పరిష్కారం కోసం అధికారులు నివేదికలు అందించాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు.

చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

మానవత్వం చాటుకున్న పోలీసులు

జర్నలిస్టు కుటుంబానికి ఎస్సై చేయూత

అక్షర దర్బార్, తొర్రూరు: అనునిత్యం ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీసే జర్నలిస్టు బోగోజు సురేష్ అకాల మరణం చాలా బాధాకరమని తొర్రూరు ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి మంగళవారం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అదే విధంగా పోలీస్ సిబ్బంది సైతం మరో రూ.5వేలు అందజేసి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...సురేష్ మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని, వారికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. వారి కుటుంబానికి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాంజీ నాయక్, రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్సై జగదీష్

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- మొగుళ్లపల్లిలో రైతుల బహుజన సభ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగారావు అధ్యక్షతన నిర్వహించిన రైతుల మహాజన సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, రుణమాఫీ అమలు జరుగుతుందని తెలిపారు. ఆగష్టు 15 లోపు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తుండటమే రైతు ప్రభుత్వానికి గొప్ప నిదర్శనమని అన్నారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న పలువురు పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ.. ఐదెకరాల నుండి పదెకరాల లోపు భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి రైతు భరోసా పథకం అందేలా చూడాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా, మరికొందరు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందేలా చూడాలని కోరారు. వాస్తవంగా సాగు చేసుకునే రైతులతో పాటు కౌలు రైతులకు సహాయం చేసి, రైతు బీమాను కొనసాగించేలా చూడాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తమ సూచనలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

దేవాదాయశాఖ అధికారులతో సమీక్ష

భూపాలపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎండోమెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ రావు, ఏఈ దుర్గాప్రసాద్, భూపాలపల్లి డివిజన్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు దేవాలయాలపైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చర్చ జరిపారు. ముఖ్యంగా రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధి, చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలోని నాపాక ఆలయ అభివృద్ధితో పాటు పలు దేవాలయాల అభివృద్ధికి సంబంధించి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నదని, అందుకు అధికారులు బాధ్యతతో పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులకు సూచించారు.

కూలిన తూము..
వృథాగా పోతున్న నీరు

- ఆందోళనలో అమ్మాపురం రైతులు
- పట్టించుకోని సంబధిత అధికారులు

మరమ్మతుకు గురైన తూము

అక్షర దర్బార్, తొర్రూరు: వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తుంటే అమ్మాపురం గ్రామ పెద్ద చెరువు తూము కూలిపోయి వృధాగా నీరు వెళ్ళిపోతున్న ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. అలాగే గ్రామాల్లోని చెరువుల్లో సారవంతమైన రేగడిని ఇటుక బట్టీలకు తరలిస్తుంటే మాత్రం సహకరిస్తున్నారు. ప్రశ్నించిన వారిపై వివిధ ఆరోపణలు చేస్తూ ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ పబ్బం గడుపుతున్నారు. వివరాల్లోకి వెళితే...తొర్రూరు మండలంలోని అమ్మాపురం పెద్దచెరువు మొదటి అలుగు చిన్న తూము గత కొన్ని రోజులుగా తూము విరిగి కింద పడిపోయి నీరు వృధాగా పోతుందని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృధాగా పోతున్న నీటిని అరికట్టడానికి తామే సొంతంగా ఇసుక నింపిన బస్తాలను అడ్డుకట్ట వేశామని, అధికారులకు ఫిర్యాదు చేస్తే ఎవరు పట్టించుకోకుండా సమాధానం దాటవేస్తున్నారని వాపోయారు. ఇలా వదిలేస్తే ఒక చుక్క నీరు కూడా చెరువులో ఉండే అవకాశం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అలుగు తూము మరమ్మత్తు చేసి రైతులకు ఆదుకోవాలని కోరారు.

జీరో దందా నియంత్రణకు
చెక్ పోస్ట్ పెట్టండి

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అజ్మీరా పూల్ సింగ్



అక్షర దర్బార్, మహదేవపూర్: జిల్లాలోని మహదేవపూర్, పలిమెల మండలాల్లో టీఎస్ఎండీసీ ద్వారా నిర్వహిస్తున్న ఇసుక రీచుల్లో జరుగుతున్న అక్రమాలను కట్టడి చేయుట కోసం చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని లంబాడి హక్కు పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఆయా రీచుల ద్వారా వే బిల్లుల రీ సైక్లింగ్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందిని. అలాగే రీచులకు సంబంధించిన స్థాకు యార్డుల నుండి ఇసుక పెద్ద ఎత్తున తరలిస్తున్న క్రమంలో జీరో దందా కూడా సాగుతోందని పూల్ సింగ్ నాయక్ పేర్కొన్నారు. అక్రమంగా స్థాకు యార్డులను ఏర్పాటు చేసుకుని జీరో దందా సాగిస్తుండడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నందున వాటిని కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గతంలో ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రత్యేకంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కొంతకాలానికి వాటిని తొలగించారని, దీంతో ఇసుక అక్రమ రవాణా తీవ్రంగా పెరిగిపోయిందని తెలిపారు. ఈ ప్రాంతం మీదుగా వెళ్తున్న ఇసుక అక్రమ రవాణా, వే బిల్లుల రీ సైక్లింగ్ వ్యవహారాలను కట్టడి చేసేందుకు రుద్రారం క్రాస్ రెడ్ సమీపంలో, సోమన్ పల్లి బ్రిడ్జి వద్ద మరోకటి చెక్ పోస్టులను ఏర్పాటు చేయించాలని కోరారు. ఇట్టి చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసి తమరి కార్యాలయం నుండి పర్యవేక్షించినట్లయితే అన్ని అక్రమాలకు తావు ఉండకపోయే అవకాశం ఉంటుందని, ఇసుక అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించేందుకు ప్రత్యేక చొరవ చూపించాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు.

మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాం

రోజుకు 2 లక్షల టన్నుల
బొగ్గు ఉత్పత్తి చేయాలి

- 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాలి
- వర్షాకాలంలో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి
- అన్ని ఏరియాల జీఎంలకు సింగరేణి సీఎండీ ఎన్.బలరాం దిశానిర్దేశం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలుగా ఈ వర్షాకాలంలోనూ ఉత్పత్తికి విఘాతం కలగకుండా రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, అలాగే రోజుకు 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరాం ఏరియా జీఎంలను కోరారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో ఉత్పత్తిపై, నూతన ప్రాజెక్టులు, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు, ఇతర కంటిన్యూయస్ మైనర్ల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి నష్టం వాటిల్లకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్టపరచుకోవాలని, క్వారీల్లో నిలిచిన వర్షం నీటిని పంపింగ్ చేయాలని, ఏదైనా షిఫ్టులో వర్షం వల్ల ఉత్పత్తికి నష్టం కలిగితే మరుసటి షిఫ్టులో భర్తీ చేయాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని ఏరియాలకు అవసరమైన యంత్రాలను, ఓవర్ బర్డెన్ తొలగించడానికి ఏజెన్సీల నియామకం వంటివి పూర్తి చేశామని, ఏరియా యాజమాన్యాలు మరింత శ్రద్ధ వహిస్తూ లక్ష్యాల మేర బొగ్గు ఉత్పత్తికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుందని, దీనిలో మరో 5 ఏళ్లలో మొత్తం 10 గనులు ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందని, దీనికోసం సన్నాహాలు ముమ్మరం చేయాలన్నారు. ఈ ఏడాది మరో మూడు నెలల్లో ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి ప్రారంభం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ గనులకు సంబంధించిన మిగిలిన అనుమతులు, ఏర్పాట్లను కాలక్రమ పట్టిక ద్వారా పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులందరూ తమకు కేటాయించిన 8 గంటల పూర్తి సమయం పనిచేసే విధంగా వారిని చైతన్య పరచాలని అధికారులు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమీక్షా సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్ వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి . వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం (కోఆర్డినేషన్) జి.దేవేందర్, జీఎం (సి పి పి) రవికుమార్, ఇంకా కార్పొరేట్ ఏరియా జీఎంలు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం
02.07.2024
05

ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే

- అతిపెద్ద సమస్యగా సైబర్ క్రైం
- చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
- సైబర్ నేరాలు, గంజాయిపై యుద్ధం చేస్తున్నాం
- సినిమా థియేటర్లలో నేరాలపై ప్రచారం చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్,హైదరాబాద్ : రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే.. నేర గాళ్లకు కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం తమ ప్రభుత్వం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సంబంధించి 27 ఫోర్ వీలర్స్, 40 బైక్స్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 ఫోర్ వీలర్స్, 30 బైక్లను ప్రభుత్వం అంద జేసింది. ఈ కొత్త వాహనాలను సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. చదువుకున్నవారు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని, సైబర్ నేరగాళ్ల ఫిర్యాదుకు 1930 టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేశామని, నేరగాళ్ల నుంచి సైబర్ క్రైమ్ పోలీసులు రూ.31 కోట్లు రాబట్టారని, కొత్త నేర న్యాయ చట్టాలపై కూడా పోలీసులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, హత్య, లైంగికదాడుల కన్నా ఈ కాలంలో సైబర్ నేరాలే పెద్దవిగా మారాయన్నారు. మధ్యతరగతి, పేదలే సైబర్ నేరాలకు గురవుతున్నారని, విద్యార్థులు ఎక్కువగా గంజాయికి బానిసలుగా మారుతు న్నారని, సమర్థత ప్రదర్శించిన అధికారులకు పదోన్నతులు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వా నిది అని, మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య డ్రగ్స్, సైబర్ నేరాలు అని, డ్రగ్స్ నేరగాళ్లు తెలంగాణ నేలపై అడుగు పెట్టాలంటే భయపడాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. దేశంలోని యువత డ్రగ్స్ బారిన పడొద్దని అవగాహన భాగమైనందుకు మెగాస్టార్ చిరంజీవిని అభినందిస్తున్నానని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని.. సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు, కొంతైనా తిరిగి ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నా యని.. వాటి నియంత్రణకు కృషిచేయాలని కోరారు.

ఆర్టీసీలో ఖాళీ పోస్టుల భర్తీ

3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

అక్షర దర్బార్, హైదరబాద్ :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మొత్తం 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటె డెంట్(మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్(ట్రా ఫిక్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీ సర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్(స్పెషలిస్ట్) కొలువులు ఉన్నాయి. ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో 3035 పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.

ఇరు రాష్ట్రాల సీఎంల చర్చలు

స్వాగతించిన కోదండరాం

అక్షర దర్బార్, హైదరబాద్ : విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల సీఎంలు చర్చించడాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృ తంగా ఉన్న సమస్యలపై చర్చించే దుకు ఈనెల 6న తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు భేటీ అవ నున్నారు. పదేండ్ల సమస్యలపై ఇరు రాష్ట్రాల ప్రజలు ఇప్పటికీ ఏదుస్తున్నారని.. ఇకనైనా సమస్య ముగుస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. కలిసి మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవడం తప్ప వేరే మార్గమే లేదన్నారు. పబ్లిక్ రంగ సంస్థల ఆస్తుల పంపకం, నదీజలాలు, ఉద్యోగుల విభజన అంశాలపై పరిష్కా రం దొరుకుతుందన్నారు. గతంలో సీఎంలుగా ఉన్న కేసీఆర్, జగన్ కలిసి భోజనం చేశారు తప్ప ప్రజ సమస్యలపై చిత్తశు ద్ధితో చర్చించలేదని కోదండరాం విమర్శలు గుప్పించారు.

చంద్రబాబు లేఖను స్వాగతిస్తున్నాం..

బీఆర్ఎస్ నేత హరీష్ రావు

ఏడు మండలాలను తిరిగి తెలంగాణకు రప్పించాలి

అక్షర దర్బార్, హైదరబాద్ : ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర విభజన సమస్యలపై చర్చించడానికి లేఖ రాయడం సంతోషకర పరిణామ మని ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్టును ఏపీలో కలిపారన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఏడు మండలాలను ఏపీకి అప్పగించారన్నారు. దీనిపై రేవంత్ రెడ్డి చొరవ చూపాలని చంద్రబాబు అన్నారు. ఏడు మండలాలను తిరిగి తెలంగాణకు రప్పించడానికి ప్రయత్నం చేయాలన్నారు. దీన్నే మొదటి ఎజెండాగా పెట్టాలన్నారు. ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతనే మిగిలిన అంశాలపై ముందుకు వెళ్లాలని హరీష్ రావు అన్నారు.

ఎడారి తెలంగాణకు కాళేశ్వరమే పరిష్కారం

ఎండబెడితే ఆగమయ్యేది తెలంగాణే

ఎక్స్ లో కేటీఆర్ పోస్ట్

హైదరాబాద్,జులై2(ఆర్ఎన్ఎ): తెలంగాణ కరువులకు, కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం ప్రాజెక్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. సముద్ర మట్టానికి ఎత్తున ఉన్న మా చేను, చెలకలు నదీ జలాలతో తడవాలంటే ఎత్తిపోతలే శరణ్యమని తెలిపారు. దగాపడ్డ నేల దశాబ్దాలుగా జరిపిన గోదారి జలాల సాధన పోరాటాలకు సమాధానం కాళేశ్వ రమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్టు చేశారు. 'మా కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం.!. మా వరప్రదాయిని కాళేశ్వరం!. తలాపున గోదారి గలగల పారుతున్న తనువంతా ఎడారై ఎండిన శాపానికి విమోచనం కాళేశ్వరం! దశాబ్దాలుగా జరిపిన గోదారి జలాల సాధన పోరాటాలకు సమాధానం కాళేశ్వరం!. శిథిల శివాలయంగా పాడుబడిపో యిన శ్రీరామ్ సాగర్‌కు పునరుజ్జీవమిచ్చిన పుణ్య వరం కాళేశ్వరం!. నీళ్లురాక.. ఒట్టిపోయిన నిజాం సాగర్‌కు నిండుకుండలా మార్చే అండ దండ కాళేశ్వరం!. మండుటెండల్లో చెరువులను మత్తళ్లు దూకించిన మహత్యం కాళేశ్వరం.మా తపనకు, ఆలోచనకు, అన్వేషణకు, జలదౌత్యానికి నిదర్శనం కాళేశ్వరం. కాళేశ్వరం అంటే ఒక్క బరాజ్ కాదని తెలియని మీ అజ్ఞానం. ఎక్కడో ఒక లోపం తలెత్తడం సహజం సరిదిద్దుకోగలం. రాజకీయ కుళ్లు కుతంత్రాలను దిష్టి చూపులను తట్టుకోగలం. మీ ఏడుపే మా ఎదుగుదల' అంటూ పోస్ట్ చేశారు.

ములుగు జిల్లా పేరు మార్పునకు కసరత్తు

నేడు ప్రజాభిప్రాయ సేకరణకు రంగం సిద్ధం

సమ్మక్కసారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం

మంత్రి సీతక్క చొరవతో మార్చేందుకు యత్నం

అక్షర దర్బార్, ములుగు: ములు జిల్లా పేరు మార్పుకు కసరత్తు మొదలైంది. ఆ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంత రాల స్వీకరణకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నారు. తాజాగా ములుగు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క ఒక అడుగు ముందుకు వేశారు. ములుగును సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మంత్రి చొరవ ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినకర్ చర్యలు మొదలు పెట్టారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 3న జిల్లాల విభజన సమయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అనేక పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పడింది. 9 మండలాలతో కూడిన ఈ అడవుల జిల్లా ఓ చారిత్రక జిల్లాగా ఏర్పడింది. ఆరంభం నుండి ఈ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక వినతులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. కానీ పేరు మార్పు ప్రతిపాదన ఆచర ణకు నోచుకోలేదు. ఈ క్రమంలో బుధవారం గ్రామసభ అనంతరం ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లను న్నారు. గెజిట్‌లో ములుగుకు జిల్లా సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఆమోదముద్ర లభించనుంది. స్థానిక మంత్రి సీతక్క చొరవతో ఎట్టకేలకు ఆ కల నెరవేరబోతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

భర్త వేధింపులకు భార్య ఆత్మహత్యాయత్నం

అక్షర దర్బార్, హైదరబాద్ : హైదరాబాద్ లో దారుణం చోటు చేసుకుంది. వివాహమై మూడు నెలలు కాకముందే భర్త ప్రవీణ్ వేధింపులకు తెరదీశాడు. దీంతో వేధింపులు తట్టుకోలేక మూడు అంతస్తుల బిల్డింగ్‌పై నుంచి దూకి మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వివాహం జరిగినప్పటి నుంచి తనను వేధింపులకు గురవుతున్నట్టుగా తల్లిదండ్రులకు బాధితురాలు చెప్పింది. వేధింపులు భరించలేక తల్లిదండ్రుల ఇంటికి సదరు మహిళ వెళ్లింది. కుటుంబ సభ్యులు నచ్చచెప్పి తిరిగి అత్తారింటికి పంపారు. తిరిగి భర్త ప్రవీణ్ దగ్గరకు వచ్చాక వేధింపులు తగ్గక పోగా మరింత తీవ్రతరమయ్యాయి. దీంతో మూడో అంతస్తు పై నుంచి దూకి ఆత్మహత్యకు యత్నించింది. తీవ్రంగా గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విభజన సమస్యల పరిష్కార వేదికగా హైదరాబాద్

జులైన ఇరు రాష్ట్రాల సీఎంల ముఖాముఖి చర్చలు

అక్షర దర్బార్, హైదరబాద్ : విభజన సమస్యలపై దాదాపు పదేళ్ల తరవాత ఇప్పుడు అడుగు పడబోతోంది. ఏపీలో సీఎం చంద్రబా బు తెలంగాణ సీఎంతో కలిసి చర్చించాలన్న నిర్ణయానికి వచ్చారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ఈ విషయంలో ఎక్కడా ఆ చొరవ చూపలేదు. దీంతో అనేకానేక సమస్యలు అలాగే ఉండిపోయాయి. ఈ క్రమంలో ఏపీ సీఎం, తెలంగాణ సీఎంకు లేఖ రాయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. తెలుగు రాష్ట్రాల ప్రయోజనం కోసం విభజన సమస్యల పరిష్కారం దిశగా ఈ నెల 6న సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇందుకు సిద్దంగానే ఉన్నారు.

CINEMA

మంగళవారం, జూలై 2, 2024

రాజాసాబ్ స్టోరీలైన్ ఇదే..!

ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి' విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ కావడంతో అభిమానులంతా ఆయన తర్వాత సినిమా 'రాజాసాబ్' కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో ఆ సినిమాకు సంబంధించిన ప్రతీ వార్త వైరల్ అవుతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంపై ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ 'ఇంటర్నెట్ మూవీ డేటాబేస్' పెట్టిన స్టోరీలైన్ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. దీనికి టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కెఎన్) ఫన్నీ రిప్లై ఇచ్చారు. ఇంటర్నెట్ మూవీ డేటాబేస్ 'రాజాసాబ్' స్టోరీ లైన్‌ను తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. 'కొన్ని దుష్టశక్తుల వల్ల ఎదురయ్యే కష్టాలను ప్రేమజంట ఎలా ఎదుర్కొంది' అనే అంశంతో సినిమా రూపొందుతున్నట్లు తెలిపింది. ఈ స్టోరీలైన్ వైరల్ కావడంతో టాలీవుడ్ నిర్మాత స్పందించారు. 'ఐఎమ్‌డీబీ' టీమ్ చాలా తెలివైనది. 'రాధేశ్యామ్' స్టోరీ లైన్‌ను ఈ సినిమాకు కూడా కాపీ చేసింది. సిల్లీ ఫెలో' అని రిప్లై పెట్టారు. దర్శకుడు మారుతి కూడా గతంలో ఐఎమ్‌డీబీ పెట్టిన స్టోరీలైన్‌పై స్పందించిన సంగతి తెలిసిందే. 'అరెరే.. నాకు ఈ స్టోరీలైన్ గురించి తెలియక మరో స్క్రిప్ట్‌తో సినిమా తీస్తున్నాను. ఇప్పుడు ఐఎమ్‌డీబీ సమాజం నా స్క్రిప్ట్‌ను అంగీకరిస్తుందో, లేదో అని ఆయన రాసుకొచ్చారు. 'రాజాసాబ్' విషయానికొస్తే.. ఎలాంటి ప్రచారం లేకుండా దీన్ని ప్రారంభించారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ తదితరులు ప్రభాస్‌తో ఆడి పాడనున్నారు. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో ప్రభాస్ సరికొత్త పాత్రలో కనిపించనున్నారు.

వెంకటేశ్ తో అనిల్ రావిపూడి చిత్రం

గతేడాది 'భగవంత్ కేసరి' చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా మరో చిత్రానికి శ్రీకారం చుట్టారు. వెంకటేష్‌తో ఆయనొక సినిమా చేయబోతున్నారనే వార్త చాలాకాలంగా హల్‌చల్ చేస్తోంది. కొద్ది రోజుల క్రితం ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. 'ఎఫ్2', 'ఎఫ్3' చిత్రాల తర్వాత వెంకటేశ్ తో అనిల్ పని చేస్తున్న చిత్రమిది. ఇందులో ఓ నాయికగా మీనాక్షి చౌదరిని ఇప్పటికే ఎంపిక చేశారు. తాజాగా మరో నాయిక పాత్ర కోసం ఐశ్వర్య రాజేశ్‌ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బాపట్ల జిల్లా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన స్క్రిప్ట్ ను స్వామి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'యాక్షన్ నేపథ్యంలో సాగే సినిమా ఇది. ఇందులో వెంకటేశ్ భార్యగా ఐశ్వర్య, ఆయన ప్రియురాలి పాత్రలో మీనాక్షి చౌదరి కనిపించనున్నారు. ఈ నెల 3 నుంచి చిత్రీకరణ మొదలుపెడతాం. నవంబరులో పూర్తి చేసి వచ్చే సంక్రాంతికి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు. ఎస్.వి.సి సంస్థలో వస్తున్నా 58వ చిత్రమిది. దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

కల్కిని తట్టుకుని నిలబడ్డ మహారాజు

కంటెంట్ నమ్మి సినిమాలు చేసే స్టార్ యాక్టర్లలో ఒకరు కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి . ఈ స్టార్ హీరో నటించిన తాజా చిత్రం మహారాజ . నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50 గా తెరకెక్కిన మహారాజ జూన్ 14న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. విడుదలైన మొదటి రోజు నుంచి వసూళ్ల విషయంలో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ఫీవర్ కొనసాగుతున్నప్పటికీ మహారాజ రికార్డు వసూళ్లు రాబట్టడం విశేషం.

గేమ్ ఛేంజర్ షూటింగ్ పూర్తి!

టాలీవుడ్ సినీ జనాలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాగా ఈ చిత్రం చాలా కాలం నుంచి షూటింగ్ జరుపుకుంటుందని తెలిసిందే. ఇంతకీ సినిమా ఎప్పుడు పూర్తవుతుందో.. కొత్త అప్‌డేట్స్ ఎప్పుడు వస్తాయోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానుల కోసం శంకర్ కాంపౌండ్ నుంచి ఓ క్లారిటీ వచ్చేసింది. గేమ్ ఛేంజర్ షూటింగ్ ఇంకా 10`15 రోజులు మాత్రమే మిగిలి ఉందని శంకర్ చెప్పాడు. ఇండియన్ 2 విడుదలవగానే వీలైనంత త్వరగా గేమ్ ఛేంజర్‌ను పూర్తి చేస్తానని చెప్పడంతో హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటు న్నారు. ఈ మూవీలో సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరాయ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గేమ్‌ఛేంజర్‌లో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్.. కాగా తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు.

అడ్వెంచరస్ డ్రామాగా తంగలాన్

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమా తంగలాన్ . హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా తంగలాన్ ఉండబోతుందని గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్లు చెప్పకనే చెబుతున్నాయి. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలియజేస్తూ మేకర్స్ రిలీజ్ చేసిన వీడియో చూసిన సినీ జనాలు విక్రమ్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. కాగా తంగలాన్ ఎప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తుందనే దానిపై ఏదో ఒక వార్త నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉంది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ విషయాన్ని నిర్మాత ధనుంజయన్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తమిళ సినిమాలో ఐకానిక్ మూవీగా నిలిచిపోనుంది. 18వ శతాబ్దం`19వ శతాబ్దం మధ్య సాగే కేజీఎఫ్ బ్యాక్‌డ్రాప్ కథ ఇది. చియాన్ విక్రమ్ యాక్టింగ్ మీ అందరినీ ఆశ్చర్యపరచడం పక్కా. సినిమా ఆగస్టు 15న వస్తుందంటూ క్లారిటీ ఇచ్చేశారు.

నాని సరిపోదా 'కౌంట్ డౌన్'

న్యాచురల్ స్టార్ నాని కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని 31గా తెరకెక్కుతున్న సరిపోదా శనివారం నుంచి ఇప్పటికే మేకర్స్ మ్యూజికల్ హీట్ వేవ్ షురూ చేశారని తెలిసిందే. సూర్య మ్యాడ్‌నెస్ కౌంట్ డౌన్ షురూ.. అంటూ ఫస్ట్ సింగిల్ గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోది. ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.